నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి..
www.suryaa.com

EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
సోమవారం
06-01-2025
పేజీలు: 02




## కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు వాయిదా

పోలీస్ కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు కొన్ని జిల్లాల్లో వాయిదా పడ్డాయి. వైకుంఠ ఏకాదశి, ఇతర లా అండ్ ఆర్డర్ సమస్యల వల్ల వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ప్రకటించింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖలో జనవరి 8న జరగాల్సిన పరీక్షలను జనవరి 11న.. అనంతపురంలో 8-10వరకు జరగాల్సిన పరీక్షలను 17-20, చిత్తూరులో 8, 9న జరగాల్సిన ఎగ్జామ్స్‌ను 17, 18 తేదీలకు మార్చినట్లు పేర్కొంది.

## 7న తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఏర్పాట్లు చేసింది. జనవరి 10-19 వరకు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నారు. ద్వార దర్శనాలను పురస్కరించుకుని జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. దీంతో ఆ రోజు వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. 6న సిఫార్సు లేఖలను స్వీకరించబోమని ఓ ప్రకటనలో తెలిపింది.



# ఏసీబీ విచారణకు కేటీఆర్ ఆఫీసు ముందు హైడ్రామా

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఏసీబీ ఆఫీసుకు బయల్దేరి వెళ్లారు. న్యాయవాదులతో చర్చించిన అనంతరం నందినగర్‌లోని తన ఇంటి నుంచి బయల్దేరారు. ఫార్ములా ఈ-రేస్ కేసులో ACB నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో విచారణకు ఆయన హాజరయ్యేందుకు బంజారాహిల్స్ ACB ఆఫీస్‌కు వెళ్లారు. ఆ సమయంలో కేటీఆర్ పక్కన అడ్వకేట్ ఉండటంతో.. పోలీసులు ఆయన కారును గేటు వద్ద ఆపారు. అయితే అడ్వకేట్లతోనే లోపలకి వెళ్తానని.. వారి సమక్షంలోనే విచారణ జరగాలన్నారు కేటీఆర్. అడ్వకేట్లను అనుమతించబోమని ఏసీబీ అధికారులు చెప్పారు. అలా కోర్టు ఆర్డర్‌లో లేదన్నారు. ఈ క్రమంలో అధికారుల రెస్పాన్స్ కోసం అరగంట పాటు ఆఫీసు గేటు బయటే వేచి చూసిన కేటీఆర్.. ఏసీబీ అడిషినల్ ఎస్పీకి తన వివరణ ఇచ్చి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

కేటీఆర్‌ను ఫార్ములా-Eరేస్ కేస్ వెంటాడుతోంది. ఒకవైపు ఏసీబీ.. మరోవైపు ఈడీ.. నోటీసులతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయ్. సోమవారం తమ ముందు హాజరుకావాలని ఏసీబీ ఆదేశిస్తే.. మంగళవారం విచారణకు రావాలని నోటీసులిచ్చింది ఈడీ. ఆ 55 కోట్ల చుట్టూనే ఇప్పుడు పంచాయితీ..! పాలనాపరమైన అనుమతుల్లేకుండా అంత మొత్తం ఫారిన్ కంపెనీకి ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేశారు.. అది కూడా డాలర్లలో ఎందుకిచ్చారు..! ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు.. ఆగమేఘాలపై ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక సూత్రధారులెవరు..! ఇదే తేల్చనుంది ACB. అసలు, కేటీఆర్‌పై ఈడీ మోపిన అభియోగాలు ఏంటి?. ఏ కారణాలు చూపుతూ కేసు నమోదు అయ్యిందో ఒకసారి తెలుసుకుందాం.

హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ-రేస్‌కి సంబంధించి.. రూల్స్‌కి విరుద్ధంగా 54కోట్ల 88లక్షల రూపాయల్ని విదేశీ సంస్థకు అక్రమంగా చెల్లించారనేది అభియోగం. ఆర్థికశాఖ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు లేకుండా.. డబ్బు చెల్లించారనేది ప్రధాన అభియోగం.

కేటీఆర్ ఆదేశాలతో రూల్స్‌కి విరుద్ధంగా FEOతో ఎంవోయూ చేసుకున్నారని.. 600కోట్లు చెల్లించేలా ఉద్దేశపూర్వకంగా ఈ తప్పుడు ఒప్పందం చేసుకున్నారనేది మరో అభియోగం అసలు, ఎంవోయూకి ముందే కేటీఆర్ ఆదేశంతో డబ్బు చెల్లించేశారని.. ఆ తర్వాతే సీఎంవోకి సమాచారం ఇచ్చారన్నది ఇంకో అభియోగం కేబినెట్ ఆమోదం లేకుండా ఇలా డీల్ చేసుకోవడం.. ఆర్టికల్ 299 ఉల్లంఘన అంటూ ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది ఏసీబీ. మోసం, నమ్మక ద్రోహం, నేరపూరిత చర్యల కింద కేటీఆర్‌పై అభియోగాలు మోపింది ఏసీబీ.




## కెనడా ప్రధాని ట్రూడో రాజీనామా?

కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో అధ్యక్ష పదవికి రాజీనామా చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దేశ వ్యాప్తంగా ట్రూడోపై వ్యతిరేకత పెరిగిపోయింది. దీంతో లిబరల్ పార్టీ ఎన్నికలో గెలిచే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఈ కారణం వల్ల అధ్యక్ష పదవితో పాటు లిబరల్ పార్టీకి కూడా రాజీనామా చేయనున్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు చెబుతున్నాయి. పార్టీ కాకస్ మీటింగ్ కంటే ముందు ట్రూడో రాజీనామా చేయవచ్చని లిబరల్ నేతలు భావిస్తున్నారు. మరి ట్రూడో రాజీనామా చేస్తాడా? లేదా? అనే విషయంపై క్లారిటీ రావాలంటే వేచి చూడాల్సిందే.



## మహిళ పొట్టలో 58 డ్రగ్ క్యాప్సుల్స్

బ్రెజిల్‌కు చెందిన ఇద్దరు డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తూ ఢిల్లీ ఎయిర్‌పోర్టులో పట్టుబడ్డారు. డ్రగ్ క్యాప్సుల్స్ మింగిన వీరిని కస్టమ్స్ టీం గుర్తించగా, ప్రాథమిక విచారణలో కొన్నింటిని నిందితులే వెలికితీశారు. ఆపై ఆస్పత్రికి తరలించి శస్త్ర చికిత్స చేసి పురుషుడి కడుపులోనుంచి 937గ్రా.బరువున్న 105, మహిళ నుంచి 562గ్రా. 58 క్యాప్సుల్స్ బయటకు తీశారు. వీటి విలువ రూ.20cr ఉంటుందని అధికారులు చెప్పారు.




## ధనశ్రీ ఫొటో వైరల్

క్రికెటర్ చాహల్, భార్య ధనశ్రీ విడాకులు తీసుకోనున్నారనే ప్రచారం నేపథ్యంలో ఆమెకు సంబంధించిన ఓ ఫొటో SMలో తెగ వైరల్ అవుతోంది. అదే తన ఫ్రెండ్, కొరియోగ్రాఫర్ ప్రతీక్‌తో గతంలో ధనశ్రీ సన్నిహితంగా దిగిన ఫొటో. ఈ పిక్ బయటికొచ్చినప్పుడే అప్పట్లో ధనశ్రీపై చాహల్ ఫ్యాన్స్ మండిపడ్డారు. ఎంత ఫ్రెండ్ అయినా మరీ ఇలా ఉంటారా? అని ప్రశ్నించారు. తాజాగా విడాకుల రూమర్స్ రావడంతో ఆ ఫొటోను మరోసారి వైరల్ చేస్తున్నారు.

# పెళ్లి కాని జంటలకు నో రూమ్స్

## ఓయూ కొత్త చెక్-ఇన్ పాలసీ




తెలంగాణం, బ్యూరో (జనవరి 6) : ఓయో కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త చెక్-ఇన్ పాలసీని తీసుకొచ్చింది. ఈ ఏడాదిలో అమల్లోకి వచ్చే కొత్త రూల్స్ ను ప్రకటించింది. దీనిలో భాగంగా ఇకపై పెళ్లికాని జంటలకు రూమ్ బుక్ చేసుకునేందుకు వీలు ఉండదని కండిషన్ పెట్టింది. ఇకపై జంటలు ఓయోలో రూమ్ తీసుకోవాలంటే వారి పెళ్లి చెల్లుబాటు అయ్యే ఐడీ ప్రూఫ్స్‌ను సమర్పించాల్సి ఉంటుంది. ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్‌లోనైనా రూమ్ బుకింగ్ సమయంలో అన్ని జంటలు పెళ్లి చెల్లుబాటు అయ్యే రుజును చూపించాల్సి ఉంటుంది. ఏదైనా సమయంలో సరైన ఐడీ ప్రూఫ్స్ లేకపోతే ఆ బుకింగ్‌లను తిరస్కరించే అధికారం ఓయో తన భాగస్వామ్య హోటళ్లకు అందించింది. పైలెట్ ప్రాజెక్ట్ దీన్ని మీరట్ లో ప్రారంభించింది. వెంటనే ఈ పాలసీ అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. గ్రౌండ్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా కంపెనీ దీన్ని మరిన్ని నగరాలకు విస్తరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఓయో సురక్షితమైన, బాధ్యతాయుతమైన ఆతిథ్య పద్ధతులను అమలు చేసేందుకు కట్టుబడి ఉందని ఓయో నార్త్ ఇండియా రీజియన్ హెడ్ పవాస్ శర్మ తెలిపారు. కుటుంబాలు, విద్యార్థులు, ఒంటరిగా ప్రయాణం చేసే వారికి సురక్షితమైన వసతులు అందించే బ్రాండ్ గా నిలవాలని ఓయో భావిస్తోందన్నారు.

## మీనాక్షి హాట్ లుక్స్

మీనాక్షి చౌదరి.. అక్కినేని హీరో సుశాంత్ హీరోగా నటించిన ఇచట వాహనములు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. తొలి సినిమాతో అందం అభినయంతో ఆకట్టుకుంది ఈ అమ్మడు. మాస్ రాజా రవితేజ నటించిన ఖిలాడీ సినిమాతో మరో హిట్ ను తన ఖాతాలో వేసుకుంది ఈ చిన్నది. తొలి సినిమాలో పద్దతిగా కనిపించిన మీనాక్షి. ఖిలాడీ సినిమాలో తన గ్లామర్ తో కట్టిపడేసింది. అలాగే ఈ మూవీలో హాట్ లుక్స్ తో ప్రేక్షకులను కవ్వించింది. ఆతర్వాత హిట్ 2 సెకెండ్ కేస్ లో నటించింది. ఇక ఇప్పుడు సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలో ఛాన్స్ దక్కించుకుంది ఈ అమ్మడు. ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేస్తోంది ఈ చిన్నది. అక్కడ కొలై అనే సినిమాతో ఎంట్రీ ఇవ్వనుంది. ఇదిలాఉంటే మీనాక్షి సోషల్ మీడియాలో యమా యాక్టివ్ గా ఉంటుంది.



## కాలినడకన తిరుమలకు వెళ్తున్న భక్తులపైకి దూసుకెళ్లిన అంబులెన్స్.. ఇద్దరు మహిళలు మృతి





ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లాలో విషాదం చోటుచేసుకున్నది. చంద్రగిరి మండలం నరిశింగాపురం సమీపంలో కాలినడకన తిరుమలకు వెళ్తున్న భక్తులపైకి 108 అంబులెన్స్ దూసుకెళ్లింది. దీంతో ఇద్దరు మహిళలు మృతిచెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. బాధితులంతా పుంగనూరు నుంచి తిరుమలకు పాదయాత్రగా వెళ్తున్నారని పోలీసులు తెలిపారు. మృతులను అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం చెంపాలపల్లికి చెందిన పెద్దరెడ్డమ (40), శేగంవారిపల్లికి చెందిన లక్ష్మమ్మ (45)గా గుర్తించారు. అంబులెన్స్ మదనపల్లి నుంచి తిరుపతి రుయా దవాఖానకు రోగిని తీసుకెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



## వాలంటీర్లు ఉద్యోగాల్లోనే లేరు: లోకేశ్

పుట్టని పిల్లలకు పేరెలా పెడతామని గ్రామ, వార్డు వాలంటీర్లపై ఎదురైన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిచ్చారు. 'వాలంటీర్లపై GOను జగన్ ఎందుకు రెన్యువల్ చేయలేదు? వాళ్లు ఉద్యోగాల్లోనే లేరు. ఎన్నికలప్పుడు 80% మందితో జగన్ రిజైన్ చేయించారు. వాళ్లు ఇప్పుడు లేరు కదా? అధికారికంగా పోస్టులు లేకుండానే వారికి డబ్బులిచ్చారు. అది చట్టానికి విరుద్ధం. ఇది ఇప్పుడు పెద్ద సమస్యగా మారింది' అని లోకేశ్ అన్నారు.

సూర్య www.suryaa.com EVENING EDITION 4PM



## బోరున ఏడ్చేసిన మాధవీలత

తన ఆత్మగౌరవం మీద జరిగిన దాడి అంటూ నటి మాధవీలత బోరున ఏడ్చేశారు. ''నా పార్టీ (ప్రజల) కోసం, మహిళల కోసం, హిందూధర్మం కోసం మాత్రమే నిస్వార్థంగా నా వంతు నేను పోరాడుతున్నాను. రూపాయి తీసుకుంది లేదు.. కానీ కక్ష గట్టి మాటలంటూ ఉన్నారు. సోషల్‌మీడియాలో నన్ను ఫాలో అవుతున్న ఎందరో శ్రేయోభిలాషులు ఉన్నారు.. నా బాధని మీతో పంచుకున్నందుకు క్షమించండి''అని పేర్కొంది.

## తగ్గిన బంగారం ధర

బంగారం, వెండికి బులియన్ మార్కెట్‌లో ఎల్లప్పుడూ డిమాండే ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అంతర్జాతీయ పరిణామాలతో.. బంగారం, వెండి ధరల్లో ప్రతిరోజూ మార్పులు జరుగుతుంటాయి. ఓసారి తగ్గితే, మరోసారి పెరుగుతూ ఉంటాయి. తాజాగా బంగారం ధర తగ్గగా.. వెండి ధర కూడా తగ్గింది. సోమవారం (06 జనవరి 2025) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.72,140, 24 క్యారెట్ల పసిడి ధర రూ.78,700 గా ఉంది. వెండి కిలో ధర రూ.91,400 లుగా ఉంది.




## ఇంగ్లండ్‌తో వన్డేలు ఆడనున్న రోహిత్, కోహ్లీ!

రోహిత్, కోహ్లీ వచ్చే నెల స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరగనున్న వన్డేలు ఆడేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. తొలుత వీరు రెస్ట్ తీసుకుంటారని వార్తలు రాగా, ఈ సిరీస్ ఆడితే FEB 19న ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీలో రాణించేందుకు కలిసొస్తుందని వీరు భావిస్తున్నట్లు సమాచారం. వెన్నునొప్పితో బాధపడుతున్న బుమ్రా నేరుగా CT ఆడతారని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. FEB 6, 9, 12 తేదీల్లో ఇంగ్లండ్‌తో భారత్ తలపడనుంది.

## 9న ఓటీటీలోకి 'బచ్చలమల్లి'?

అల్లరి నరేశ్ నటించిన 'బచ్చలమల్లి' గతేడాది డిసెంబర్ 20న థియేటర్లలో విడుదలై పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. తాజాగా ఈ మూవీ ఓటీటీ రిలీజ్‌కు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈనెల 9న అమెజాన్ ప్రైమ్‌లో చిత్రం స్ట్రీమింగ్ కానున్నట్లు సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. సుబ్బు మంగాదేవి దర్శకత్వం వహించిన ఈ మూవీలో అమృతా అయ్యర్ హీరోయిన్‌గా నటించారు.





# భారత్‌లో తొలి HMPV కేసు..? బెంగళూరులో గుర్తింపు

చైనాలో HMPV వైరస్ కేసులు పెరుగుతుండటంపై భారత్ అప్రమత్తమైంది. ఎలాంటి ఆందోళన అవసరం లేదని కేంద్ర వైద్యారోగ్యశాఖ ఓ ప్రకటన విడుదల చేసిన కొద్ది గంటల్లోనే తొలి కేసు నమోదైంది. కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో తొలి కేసు వెలుగు చూసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. బెంగళూరులో 8 నెలల చిన్నారికి హెచ్‌ఎంపీవీ వైరస్ సోకినట్లు నిర్ధారణ అయింది. జ్వరం రావడంతో చిన్నారిని నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. రక్త పరీక్షలో HMPV వైరస్ ఉన్నట్లు తేలింది. అయితే, దీని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హర్ష్ గుప్తా 'టీవీ9'కి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'HmPV వైరస్ భారతదేశంలోనూ ఉందని, అయితే, ఇది మ్యుటేషన్ అవునా, కాదా అనేది ఇప్పటికీ అస్పష్టంగానే ఉంది. చైనాలో వ్యాపించే వైరస్ ఎలా ఉంటుందో మనకు తెలియదు. కాబట్టి ఇక్కడ కనిపించేది సాధారణ HMPV వైరస్ లేదా చైనీస్ జాతి అనే గందరగోళం ఉంది. సాధారణ HMPV వైరస్ కూడా భారతదేశంలో 0.78% కనిపిస్తుంది. ప్రస్తుతం ఈపాప ఫ్యామిలీకి ఎటువంటి ట్రావెల్ హిస్టరీ లేదు. ఈ నేపథ్యంలో ఆరోగ్య శాఖ కూడా ఆరా తీస్తోంది. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని' హర్షగుప్తా తెలిపారు. నగరంలోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో ఈ కేసు వెలుగు చూసింది. తమ ల్యాబ్‌లో శాంపిల్‌ను పరీక్షించలేదని రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖ తెలిపింది. '' రిపోర్టులు ప్రైవేట్ ఆసుపత్రి నుంచి వచ్చాయి. ప్రైవేట్ ఆసుపత్రి పరీక్షలను మేము అనుమానించాల్సిన అవసరం లేదు'' అని ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి.

HMPV వైరస్ అంటే ఏమిటి?
చైనాలో ఆందోళనకు కారణమైన హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ లేదా HMPV కొత్తది కాదు. US సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం 2001లో ఇది మొదటిసారిగా కనుగొన్నారు. అయితే, కొన్ని సెరోలాజిక్ ఆధారాలు 1958 నుంచి ఈ వైరస్ విస్తృతంగా వ్యాపించిందని నిపుణులు తెలిపారు.

ఇది కరోనా వైరస్‌కి భిన్నంగా ఉందా?
కరోనావైరస్ లేదా COVID-19 ఒక అంటు వ్యాధి. ఇది SARS-CoV-2 వైరస్ వల్ల వస్తుంది. HMPV వైరస్, కరోనా వైరస్ కొన్ని మార్గాల్లో సారూప్యతలను కలిగి ఉన్నాయి. ఈ వైరస్‌లు అన్ని వయసులవారిలో శ్వాసకోశ వ్యాధులకు కారణమవుతుంటాయి. చిన్నపిల్లలు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ కలిగిన వ్యక్తులు ఎక్కువగా ప్రమాదంలో ఉంటారు. ప్రస్తుతం, HMPV వైరస్ వ్యాప్తిని నిరోధించడానికి టీకా లేదు. ప్రస్తుతం భారతదేశంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.




## సాగు చేస్తున్న భూమికే రైతు భరోసా: భట్టి

సాగు చేస్తున్న భూమికే రైతు భరోసా ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈనెల 26 నుంచి ఈ పథకాన్ని అమలు చేస్తామన్నారు. వరంగల్ మొగిలిచర్ల సభలో ఆయన మాట్లాడారు. ఇంటికో ఉద్యోగం అని చెప్పి గత ప్రభుత్వం మోసం చేసిందని, పదేళ్లపాటు గ్రూప్-1 పరీక్ష నిర్వహించలేదని విమర్శించారు. రూ.2లక్షల లోపు రుణాలన్నీ మాఫీ చేశామని, సాంకేతిక కారణాలతో మాఫీ కాని వారికి త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.

## ఈనెల 17న ఏపీ క్యాబినెట్ భేటీ

ఏపీ క్యాబినెట్ ఈనెల 17న మరోసారి సమావేశం కానుంది. ఈనెల 16 సా.4లోగా శాఖలన్నీ తమ ప్రతిపాదనలను అందించాలని సీఎస్ విజయానంద్ సూచించారు. ఈ భేటీలో పలు సంక్షేమ పథకాలు, పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ఈనెల 2న జరిగిన సమావేశంలో మంత్రివర్గం అమరావతిలో రూ.2,733 కోట్ల పనులతో సహా 14 కీలక అంశాలకు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.





## అలాంటి ట్యాగ్స్ నేనివ్వను

'సినిమా ఒప్పుకున్న తర్వాత దర్శకుడిపై నమ్మకం పెట్టి ముందుకెళ్లాలి. అప్పుడే కథలోని పాత్రకు కనెక్ట్ కాగలం' అంటున్నది అందాలభామ త్రిప్తి డిమ్రీ. ఇటీవల తనిచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి ఆసక్తికరంగా మాట్లాడింది. ' 'యానిమల్' ఆఫర్ రాగానే దర్శకుడు సందీప్‌ని కలిశా. ఆయన నాకు కథ చెప్పలేదు. జోయా పాత్ర గురించే చెప్పారు. ఆ సినిమాకు ముందు నేను చేసినవన్నీ సున్నితమైన, పాజిటివ్ రోల్స్. 'యానిమల్'లో జోయా పాత్ర వాటికి పూర్తి భిన్నమైనది. తన మనసులో మోసం చేయాలనే ఆలోచన ఉన్నప్పటికీ, ఫేస్‌లో దయ, సానుభూతి కనిపించాలని సందీప్ చెప్పారు. అది నాకు సవాలుగా అనిపించింది. వెంటనే ఓకే చేశాను. సందీప్‌ని నమ్మి ముందుకెళ్లాను. ఫలితం మీఅందరికీ తెలుసు. చాలామంది 'యానిమల్'కి స్త్రీ ద్వేష చిత్రంగా ట్యాగ్ ఇస్తున్నారు. నేనైతే ఒప్పుకోను. 'యానిమల్' అనేది ఓ క్యారెక్టరైజేషన్. దానిచుట్టూ కథ నడుస్తుంది. ఆ పాత్ర అలాంటి కథనే కోరుకుంటుంది.

## ప్రశాంత్ కిశోర్ ఆమరణ దీక్ష భగ్నం..

బీహార్ పబ్లిక్ సర్వీసెస్ పరీక్షను రద్దు చేయాలన్న డిమాండ్‌తో ప్రశాంత్ కిశోర్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేశారు. రాజకీయ వ్యూహకర్త నుంచి రాజకీయ నేతగా మారిన ప్రశాంత్ కిషోర్ విద్యార్థులకు సంఘీభావంగా పట్నాలోని గాంధీ మైదాన్‌లో గాంధీ విగ్రహం వద్ద ఈ నెల 2న ఆమరణ దీక్షకు కూర్చున్నారు. అయితే సోమవారం తెల్లవారుజామున 4 గంటలకు ఆయనను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఎయిమ్స్ దవాఖానకు తరలించారు.పోలీసులతో వెళ్లేందుకు ప్రశాంత్ కిశోర్ నిరాకరించడంతో బలవంతంగా అక్కడి నుంచి తీసుకెళ్లారు. దీంతోపాటు దీక్షా స్థలి వద్ద వేదికను ఖాళీ చేయించారు. ఈ క్రమంలో పార్టీ శ్రేణులు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. దీంతో గాంధీ మైదాన్ వద్ద గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.డిసెంబర్ 13న బీహార్‌లో నిర్వహించిన బీపీఎస్సీ కంబైన్డ్ కాంపిటేటివ్ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థులు ఆందోళనలు చేపట్టారు. నిరసనల సందర్భంగా వారిపై పోలీసులు లాఠీచార్జ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వారికి మద్దతుగా ప్రశాంత్ కిశోర్ నాలుగు రోజుల క్రితం దీక్షకు దిగారు.

